SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY


ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 68 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 29-05-2026

# చంద్రుడి దక్షిణ ధ్రువంలో భూగర్భ మంచు

- చంద్రయాన్-2 గుర్తింపు!
- ఏడేళ్లుగా పనిచేస్తున్న చంద్రయాన్-2 ఆర్బిటర్ ద్వారా కీలక డేటా సేకరణ
- అహ్మదాబాద్ పీఆర్ఎల్ శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడి
- భవిష్యత్ యాత్రలకు ఇంధనంగా మారనున్న చంద్రుడిపై నీరు
- అమెరికా, చైనా వంటి దేశాల లూనార్ మిషన్లకు ఈ ఆవిష్కరణ కీలకం




**ఢిల్లీ :**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో అద్భుతమైన ఆవిష్కరణతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఏడేళ్ల క్రితం ప్రయోగించిన చంద్రయాన్-2 మిషన్‌లోని ఆర్బిటర్, చంద్రుని దక్షిణ ధ్రువంపై భారీగా భూగర్భ మంచు నిల్వలు ఉన్నట్లు బలమైన ఆధారాలను గుర్తించింది. ఈ ఆవిష్కరణ భవిష్యత్ అంతరిక్ష - మిగతా 2 లో

# కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా

- సిద్ధరామయ్య భావోద్వేగ ప్రకటన
- అధిష్ఠానం ఆదేశాల మేరకే ఈ నిర్ణయమన్న సిద్ధూ
- గవర్నర్ కార్యాలయంలో రాజీనామా పత్రం సమర్పణ
- పొరపాటున రాజకీయాల్లోకి వచ్చానంటూ భావోద్వేగం



**బెంగళూరు :**

కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి - మిగతా 2 లో

## మృత్యుశిఖరంలా ఎవరెస్ట్ మారుతోం

- ఎవరెస్ట్‌పై 8,000 మీటర్లు దాటాక 'డెత్ జోన్' ప్రారంభం
- ఆక్సిజన్ కొరతతో మెదడు, ఊపిరితిత్తులు విఫలమయ్యే ప్రమాదం
- ఈ సీజన్‌లో ఇద్దరు భారతీయులతో సహా ఐదుగురి మృతి
- శిఖరంపై రద్దీ పెరగడం మరణాలకు మరో ప్రధాన కారణం
- ఎక్కడం కన్నా దిగడమే అత్యంత ప్రమాదకరమని నిపుణుల హెచ్చరిక


2 లో


2 లో

## ఎన్టీఆర్ స్ఫూర్తితోనే అన్న క్యాంటీన్లు

- జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లు నిర్వహిస్తోంది
- ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పవన్ కల్యాణ్ నివాళి
- ప్రజా పక్షం వహించిన గొప్ప నేత ఎన్టీఆర్ అని కొనియాడిన పవన్
- రూ.2కే కిలో బియ్యం పథకంతో పేదల ఆకలి తీర్చారని ప్రశంస

# ఎన్టీఆర్‌కు భారతరత్న మహానాడులో ఏకగ్రీవ తీర్మానం

- తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అన్న చంద్రబాబు
- ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలనేది ప్రజలందరి డిమాండ్ అని వ్యాఖ్య
- తొమ్మిది నెలల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడం ఎన్టీఆర్ కు తప్ప ఎవరికీ సాధ్యం కాలేదన్న చంద్రబాబు




**అమరావతి :**

చరిత్ర ఉన్నంత వరకు తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలనేది ప్రజలందరి డిమాండ్ అని చెప్పారు. మహానాడులో చంద్రబాబు మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి, దేశానికి విశేష సేవలు అందించిన ఎన్టీఆర్ కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలని మహానాడులో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగానే మహిళలకు 33 శాతం సీట్ల ప్రకటనను నారా లోకేశ్ చేశారని - మిగతా 2 లో

## యువతకు అవకాశాల వెల్లువ..

# నైపుణ్యాలతో సిద్ధంగా ఉండండి

- జెన్-జీతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
- రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్న మంత్రి లోకేష్
- అవకాశాలకు అనుగుణంగా యువతను నైపుణ్య వనరులుగా తీర్చిదిద్దుతాం
- సోషల్ మీడియాలోని ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచన
- విజయానికి దగ్గరి దారులు లేవని, కష్టపడితేనే ఫలితం ఉంటుందన్నారు
- యువత రాజకీయాల్లోకి రావాలని, టీడీపీ అవకాశాలు కల్పిస్తుందని పిలుపు



**అమరావతి :**

యువత అంకితభావం, సమష్టి కృషి, త్యాగనిరతి వంటి గుణాలను అలవర్చుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మహానాడు సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో "జెన్-జీ" యువతతో ఆయన ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వ దార్శనికతను వివరించారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం క్లస్టర్ ఆధారిత విధానంతో ముందుకు సాగుతోందని లోకేష్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించామని, డేటా, ఐటీ, క్వాంటం టెక్నాలజీ, రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధన వనరుల వంటి రంగాల్లో ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దీనివల్ల ఒకేచోట ప్రధాన పరిశ్రమలతో పాటు, వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లు ఏర్పాటవుతాయని, తద్వారా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ (ఎకోసిస్టమ్) నిర్మితమవుతుందని అన్నారు. "రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ముందుకొస్తున్నాయి. ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠ్యప్రణాళికలో మార్పులు తెచ్చి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతకు అందిస్తామన్నారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే తప్పుడు సమాచారం - మిగతా 2 లో

# అంతరిక్ష రంగంలో హైదరాబాద్ సత్తా

- రీయూజబుల్ ఇంజిన్ పరీక్ష విజయవంతం!
- పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో ఇంజిన్‌ను అభివృద్ధి చేసిన స్టార్టప్ 'అబ్యోమ్'
- అంతరిక్ష ప్రయోగాల ఖర్చును తగ్గించడంలో కీలక ముందడుగు
- ఈ స్టార్టప్‌కు బిట్స్ పిలానీ, ఐఐటీలు, ఇస్రో నుంచి మద్దతు

**హైదరాబాద్ :**

భారత అంతరిక్ష రంగంలో హైదరాబాద్‌కు చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ 'అబ్యోమ్ స్పేస్‌టెక్ ధ డిఫెన్స్' ఒక కీలక మైలురాయిని అందుకుంది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన రీయూజబుల్ లిక్విడ్ రాకెట్ ఇంజిన్ క్వాలిఫికేషన్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు సంస్థ ప్రకటించింది. ఈ విజయం, అంతరిక్ష ప్రయోగాల వ్యయాన్ని గణనీయంగా తగ్గించే సాంకేతికతలో భారత్ ముందడుగు వేయడానికి దోహదపడనుంది. కంపెనీకి చెందిన కమర్షియల్ టెస్ట్ ఫెసిలిటీలో ఈ పరీక్షలు - మిగతా 2 లో

ABYOM

# కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చింది

- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్
- త్వరలో కాజీపేటలో ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని వెల్లడి
- రానున్న ఐదేళ్లలో 200 ఇంటర్ సిటీ రైళ్లను తయారు చేస్తుందన్న మంత్రి
- ఇక్కడ తయారయ్యే రైళ్లను స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగిస్తామన్న మంత్రి



**హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలోని కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని అన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్ సిటీ రైళ్లను - మిగతా 2 లో

## రాయదుర్గంలో ఎకరా రూ.237 కోట్లు!

- టీజీఐఐసీ వేలంలో రికార్డు ధర పలికిన ధర
- పాన్ మక్తాలోని సర్వే నెంబర్‌లోని 6 ఎకరాల 29 గుంటలకు వేలం
- వేలంలో భూమిని దక్కించుకున్న గౌర వెంచర్స్


2 లో

## ఆధార్ తరహాలో

# యూనిక్ ఐడెంటిటీ నంబర్

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచనలు
- పౌరుల సమగ్ర సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు రూపొందించాలన్న సీఎం
- ఎంత లబ్ధి జరుగుతుందో తెలిసేలా కార్డులు ఉండాలని సూచన
- ఆధార్ తరహాలో నంబర్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్న రేవంత్



**హైదరాబాద్ :**

పౌరుల సమగ్ర సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు రూపొందించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఎవరికి ఎంత లబ్ధి జరుగుతుందో తెలిసేలా ఈ కార్డులు ఉండాలన్నారు. అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటా సేకరణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ తరహాలో యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలనూ సేకరించాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో అందుబాటులో ఉండేలా 'సమగ్ర సంక్షేమ కార్డు'ను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలన్నారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. సమగ్ర సంక్షేమ కార్డు ద్వారా - మిగతా 2 లో

# సంపాదకీయం


## 'భరోసా' భయాలు..!



భారత్ తన ఇంధన భద్రత గురించి భయపడనక్కరలేదు, ఎంత చమురు కొనాలనుకుంటే అంతా సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం అంటూ అమెరికా విదేశాంగమంత్రి మార్క్ రూబియో చేసిన వ్యాఖ్యలో, భరోసా కంటే బెదిరింపే ఎక్కువగా ఉందని విశ్లేషకులు అంటున్నారు. రెండుదేశాల మధ్యా ఇంధన సహకారమే తన పర్యటనలో అత్యంత కీలకాంశమని ఆయన ముందే చెప్పివచ్చారు. తాము అమెరికా రికార్డుస్థాయిలో చమురు ఉత్పత్తి, ఎగుమతులు చేస్తున్నదని గుర్తుచేయడంతోపాటు, భారతదేశ ఇంధన దిగుమతుల్లో సింహభాగం తమదే కావాలని కూడా స్పష్టంచేశారు. తమతోపాటు, వెనెజువెలాకు కూడా అధికవాటా దక్కాలని కోరడమే కాక, ఆ దేశాధ్యక్షురాలు భారత్‌లో పర్యటించబోతున్న తరుణంలో, ఉభయదేశాలూ కలసి ముందుకు సాగాలన్నారు. డెల్సీ రోడ్రిగ్స్ పర్యటనను అటు వెనెజువెలా కానీ, ఇటు భారతదేశం కానీ ప్రకటించకుండా రూబియో నిర్ణయించడమేమిటని ప్రశ్నించిన కాంగ్రెస్, గత ఏడాది మే 10వతేదీ సాయంత్రం ఐదున్నరగంటలకు ఆపరేషన్ సిందూర్ నిలిపివేసినట్టుగా భారతప్రభుత్వం కంటే ముందు ఈయనే చెప్పిన విషయాన్ని గుర్తుచేసింది. భారతదేశానికి సంబంధించిన కీలక నిర్ణయాలు ముందుగా అమెరికాలో జరుగుతున్నాయా? అని కాంగ్రెస్ ప్రశ్న.చమురు లోటు తీవ్రంగా ఎదుర్కొంటున్న భారతదేశం తన దిగుమతుల జాబితాలో అమెరికా, వెనెజువెలాలను ప్రథమస్థానాల్లో నిలుపుకొని భారీగా కొనుగోళ్ళు జరపాలన్నది రూబియో మాటల సారాంశం. తాము ఆరంభించిన ఇరాన్ యుద్ధంతో భారత్‌లో ఏర్పడిన చమురు సంక్షోభాన్ని ఎలా పరిష్కరించుకోవాలో అమెరికాయే చెబుతోంది. వెనెజువెలా చమురుమీద ఆంక్షలతో భారత్‌ను గతంలో బెదిరించి, దిగుమతులకు మోకాలడ్డిన అమెరికా, ఇప్పుడు తానే స్వయంగా సేల్స్‌మ్యాన్ పాత్ర పోషిస్తోంది. జనవరిలో ఒక అర్ధరాత్రి కుట్రలో నికోలస్ మదురోను ఎత్తుకుపోయి, ఆ స్థానంలో నమ్మినబంటును ప్రతిష్ఠించుకున్నాక, వెనెజువెలా చమురును అమెరికన్ కంపెనీలే 'డ్రిల్ బేబీ డ్రిల్' అని ఆడుతూ పాడుతూ తవ్వుకుంటున్నాయి, అమ్ముకుంటున్నాయి. అప్పటివరకూ ఈ పాపిష్టి చమురుమీద ఉన్న ఆంక్షలన్నీ ఒక్కసారిగా తొలగి, పెత్తనం అమెరికా చేతిలోకి పోయింది. పేరుకు మరోదేశమైనా సర్వాధికారం అమెరికాదే కనుక, ఆ కంపెనీల, వాటి లాభాల పరిరక్షణ ప్రధానం. ఇప్పటికే అమెరికా ఆంక్షలు, హెచ్చరికల దెబ్బకు రష్యా చమురు వెనుకపట్టుపట్టి మన దిగుమతుల్లో వెనెజువెలా ముందుకు వచ్చింది. మొన్నటివరకూ ఒక్కచుక్కా కొనుగోలుచేయని వెనెజువెలానుంచి రెండునెలలుగా భారీ దిగుమతులు సాగుతున్నాయి. రష్యానుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు రెట్టింపు సుంకాలతో మనను శిక్షించిన అమెరికా, ఆ తరువాత తాను ఆరంభించిన ఇరాన్ యుద్ధం కారణంగా తానే రష్యానుంచి కొనుగోళ్ళకు అనుమతులు ఇచ్చి, ఈ నెలలో మళ్ళీ తలుపులు మూసివేసింది. రష్యా బదులు వెనెజువెలా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుందని ఫిబ్రవరిలో అమెరికా అధ్యక్షుడు చెప్పిన ప్రకారంగానే అంతా జరుగుతోంది. రూబియో మార్గనిర్దేశనం ప్రకారం నడుచుకుంటే రేపటిరోజుల్లో అమెరికా, వెనెజువెలాలే మన ఇంధనభద్రతను నిర్ణయిస్తాయి.ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు అయిన భారతదేశం ఇంధనం కోసం ఏటా రమారమి 175 బిలియన్ డాలర్ల ధనం ఖర్చుచేస్తున్నది. పెట్రోడాలర్ ఆధిపత్యానికి వివిధ దేశాలు, కూటములనుంచి సవాళ్ళు ఎదురవుతున్న నేపథ్యంలో, మిత్రదేశమైన భారత్‌ను నియంత్రించడానికి అమెరికా ప్రయత్నిస్తోంది. ద్వైపాక్షిక వాణిజ్యంలో భారత్‌కు కాస్తంత మిగులు కూడా ఉన్నందున, భారత ఇంధన సరఫరాలను తన నియంత్రణలోకి తీసుకోవాలని చూస్తోంది. ఘర్షణపడే ఉద్దేశం లేదని అంటూనే అమెరికా తాను చేయదల్చుకున్నది చేస్తోంది. ట్రంప్ విధానాలు కేవలం భారత్‌ను ఉద్దేశించినవి కావని అంటున్నప్పటికీ, ట్రంప్ మలిరాకడ తరువాత భారత్‌కు అన్నిరంగాల్లోనూ ఒనగూరిన నష్టం అపారమైనది. రష్యన్ చమురుమీద ఆంక్షలు, ప్రతీకార సుంకాలతో భారత ఎగుమతులను దెబ్బతీయడం, గ్రీన్ కార్డు, వీసా నియంత్రణలు, పాకిస్థాన్ ప్రాధాన్యం పెరగడం వంటి పరిణామాలు రూబియో ఎంత కాదన్నా నిజాలు కాకపోవు. ఐదువందల బిలియన్ డాలర్లు విలువచేసే అమెరికన్ ఉత్పత్తుల కొనుగోలుకు సరేననేంతవరకూ ట్రంప్ ప్రభుత్వం భారత్‌ను వదిలిపెట్టలేదు. మోదీ ఓ అద్భుతవ్యక్తి, ఆప్తమిత్రుడు అంటూనే ఖరీదైన అమెరికా, వెనెజువెలా చమురు భారత్‌కు అంటించేందుకు రంగం సిద్ధమవుతోంది.

# సీఎం పదవికి సిద్ధరామయ్య రాజీనామా

మొదటిపేజీ తరువాయి - సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో కలిసి బెంగళూరులోని లోక్‌భవన్‌కు వెళ్లిన ఆయన, తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కార్యాలయంలో అందజేశారు. గవర్నర్ అందుబాటులో లేకపోవడంతో, ఆయన ప్రత్యేక కార్యదర్శికి రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు సిద్ధరామయ్య స్వయంగా వెల్లడించారు. అనంతరం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్ఠానం సూచనల మేరకే తాను రాజీనామా చేసినట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిద్ధరామయ్య కొంత భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. 2006లో కాంగ్రెస్ పార్టీలో చేరానని, అప్పటి నుంచి పార్టీ తనను ఎంతో ఆదరించిందని గుర్తుచేసుకున్నారు. మంత్రిగా, రెండుసార్లు



సీఎంగా, ప్రతిపక్ష నేతగా తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. ఏడు కోట్ల కన్నడ ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కడం అదృష్టమన్నారు. తాను ముఖ్యమంత్రి అవుతానని కలలో కూడా అనుకోలేదని సిద్ధరామయ్య అన్నారు. తన కుటుంబంలో ఎవరికీ రాజకీయ నేపథ్యం లేదని, తాను గ్రామీణ జీవితం నుంచి వచ్చానని, పొరపాటున రాజకీయాల్లోకి అడుగుపెట్టానని వ్యాఖ్యానించారు. తన రాజకీయ జీవితంలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ, ముఖ్యంగా తనకు సీఎం అయ్యే అవకాశం కల్పించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రిగా మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించానని చెప్పారు. సామాజిక న్యాయం, సమానత్వాన్ని తాను బలంగా నమ్ముతానని, సమాజంలో అసమానతలు తొలగిపోయి అందరికీ సమాన అవకాశాలు దక్కాలన్నదే తన ఆకాంక్ష అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. తన రాజీనామాను గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం తనకుందని ఆయన తెలిపారు.

# మృత్యుశిఖరంలా ఎవరెస్ట్ మారుతోం

మొదటిపేజీ తరువాయి - అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడం చాలామందికి ఒక కల. కానీ ఆ కలను నిజం చేసుకునే ప్రయాణంలో ప్రాణాలకే ముప్పు తెచ్చే ఒక ప్రమాదకరమైన ప్రదేశం ఉంది. అదే 'డెత్ జోన్'. సముద్ర మట్టానికి 8,000 మీటర్ల (26,247 అడుగుల) ఎత్తు దాటిన తర్వాత మొదలయ్యే ఈ ప్రాంతంలో, ప్రాణవాయువు కొరతతో మానవ శరీరం నిమిషనిమిషానికీ క్షీణించడం మొదలవుతుంది. ఈ ఏడాది (2026) సీజన్‌లో ఇద్దరు భారతీయ పర్వతారోహకులతో సహా కనీసం ఐదుగురు ఇక్కడ ప్రాణాలు కోల్పోయారు.డెత్ జోన్‌లో గాలిలో ఆక్సిజన్ స్థాయి సముద్ర మట్టంతో పోలిస్తే కేవలం మూడో వంతు మాత్రమే ఉంటుంది. దీనివల్ల 'హైపోక్సియా' (ఆక్సిజన్ కొరత) ఏర్పడి, మొదట మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీంతో గందరగోళం, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం, భ్రాంతులు కలగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. సప్లిమెంటరీ ఆక్సిజన్ లేకుండా శిఖరంపైకి చేరితే, కేవలం 4 నిమిషాల్లో స్పృహ కోల్పోయి, 6 నిమిషాల్లో మరణం సంభవిస్తుంది. దీంతోపాటు మెదడు వాపు, ఊపిరితిత్తులలో నీరు చేరడం వంటి ప్రాణాంతక సమస్యలు కూడా తలెత్తుతాయి. శరీరం తనను తానే తినేస్తూ, కండరాలు బలహీనపడతాయి.ఇటీవల కాలంలో ఎవరెస్ట్‌పై రద్దీ విపరీతంగా పెరిగిపోవడం మరణాలకు మరో ప్రధాన కారణంగా మారింది. ఈ సీజన్‌లో నేపాల్ వైపు నుంచి ఒకేరోజు 274 మంది శిఖరాన్ని చేరుకున్నారు. ఈ రద్దీ వల్ల ప్రమాదకరమైన హిల్లరీ స్టెప్ వంటి ప్రాంతాల్లో గంటల తరబడి నిల్చోవాల్సి వస్తోంది. మైనస్ 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో ఇలా నిరీక్షించడం వల్ల శరీరం చల్లబడిపోవడమే కాకుండా, వెంట తెచ్చుకున్న ఆక్సిజన్ నిల్వలు కూడా వేగంగా అయిపోతున్నాయి.ఎక్కడం కన్నా దిగడమే అత్యంత ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శిఖరాన్ని



చేరుకునేసరికే శక్తి మొత్తం అయిపోవడంతో, తిరుగు ప్రయాణంలో నీరసం, ఆక్సిజన్ కొరత కారణంగా చాలామంది కుప్పకూలుతున్నారు. ఈ ఏడాది మరణించిన ఇద్దరు భారతీయులు కూడా శిఖరాన్ని అధిరోహించి, కిందకు దిగివస్తుండగా ప్రాణాలు విడిచారు. డెత్ జోన్‌లో వీలైనంత తక్కువ సమయం గడపాలని, వాతావరణం అనుకూలించకపోతే వెనుదిరగాలని నిపుణులు సూచిస్తున్నారు.

# యువతకు అవకాశాల వెల్లువ.. నైపుణ్యాలతో సిద్ధంగా ఉండండి



మొదటిపేజీ తరువాయి - పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని లోకేష్ హెచ్చరించారు. డీఎస్సీ విషయంలో ప్రతిపక్ష నేత నిరాధార ఆరోపణలు చేసి లక్షలాది మంది యువతను ఆందోళనకు గురిచేశారని విమర్శించారు. "మేం పారదర్శకంగా 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేశాం. సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా, వాస్తవాలను సరిచూసుకోవాలి," అని ఆయన యువతకు హితవు పలికారు.కష్టపడటం ఒక్కటే విజయానికి మార్గమని, దానికి దగ్గరి దారులు ఉండవని లోకేష్ తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. "నేను మా నాన్నగారితో పోటీ పడాలంటే ఆయన కంటే ఎక్కువ కష్టపడాలి. నా పాదయాత్రలో రోజూ పోరాటం ఎదుర్కొన్నాను. 2019లో ఓడిపోయినా భయపడలేదు, 2024లో 91 వేల మెజారిటీతో గెలిచాను. ఆ రోజు భయపడి ఉంటే ఇది సాధ్యమయ్యేది కాదు" అని అన్నారు. పరీక్షల్లో విఫలమైతే ఆత్మహత్యలకు పాల్పడటం సరికాదని, ఒక్క ఓటమి జీవితాన్ని నిర్ధారించదని విద్యార్థులకు ధైర్యం చెప్పారు.యువత రాజకీయాల్లోకి రావాలని, తెలుగుదేశం పార్టీ వారికి సముచిత అవకాశాలు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు. మహిళా సాధికారత ప్రతి ఇంటి నుంచే మొదలుకావాలని, వారికి 33 శాతం రిజర్వేషన్ల అమలుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ఏకైక అజెండా అని, పెద్ద పరిశ్రమలతో పాటు ఎంఎస్ఎంఈలకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలు యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు వేమూరి సాత్విక్, చరణ్ యాదవ్, సత్యసాయి పవన్ కుమార్, ఖ్యాతి వర్ధిని పాల్గొన్నారు.

# కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చింది



మొదటిపేజీ తరువాయి - తయారు చేస్తుందని అన్నారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇక్కడ తయారయ్యే రైళ్లను దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయని అన్నారు. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయని అన్నారు.గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రైళ్లను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ రైళ్లలో రీజనరేటివ్ బ్రేకింగ్ ఉంటుందని అన్నారు. రైలు బ్రేకులు వేసినప్పుడు ఉత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే ఆధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నామని అన్నారు.

# చంద్రుడి దక్షిణ ధ్రువంలో భూగర్భ మంచు

మొదటిపేజీ తరువాయి - యాత్రల గతిని మార్చే కీలక పరిణామంగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.2019లో చంద్రయాన్-2 ల్యాండర్ చంద్రుడిపై దిగడంలో విఫలమైనప్పటికీ, దాని ఆర్బిటర్ మాత్రం కక్ష్యలో తిరుగుతూ విలువైన సమాచారాన్ని పంపుతూనే ఉంది. తాజాగా, ఆర్బిటర్‌లోని 'డ్యుయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపెర్చర్ రాడార్' పంపిన డేటాను అహ్మదాబాద్‌లోని ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీ శాస్త్రవేత్తలు విశ్లేషించారు. చంద్రుడిపై ఎన్నడూ సూర్యరశ్మి సోకని, అత్యంత శీతలంగా ఉండే శాశ్వత చీకటి ప్రాంతాల ఉపరితలం కింద ఈ మంచు నిల్వలు ఉన్నట్లు వారు నిర్ధారించారు. ముఖ్యంగా, ఫాస్టిని బేసిన్‌లోని ఒక బిలం కింద మంచు ఉనికికి బలమైన ఆధారాలు లభించాయని తెలిపారు.ఈ ఆవిష్కరణ అంతరిక్ష రేసులో వ్యూహాత్మకంగా భారత్‌కు గొప్ప ఆధిక్యాన్ని ఇచ్చింది. చంద్రుడిపై కనుగొన్న ఈ నీటి మంచును భవిష్యత్తులో తాగునీరుగా, శ్వాసకు అవసరమైన ఆక్సిజన్‌గా, రాకెట్లకు అవసరమైన హైడ్రోజన్ ఇంధనంగా మార్చుకోవచ్చు. దీనివల్ల భూమి నుంచి ఇంధనాన్ని మోసుకెళ్లే ఖర్చు గణనీయంగా తగ్గుతుంది.ప్రస్తుతం అమెరికా, చైనా వంటి దేశాలు చంద్రుని దక్షిణ ధ్రువంపై స్థావరాలు ఏర్పాటు చేసేందుకు పోటీ పడుతున్నాయి. ఈ తరుణంలో, నీటి వనరులు ఎక్కడ ఉన్నాయో కచ్చితమైన సమాచారాన్ని అందించి భారత్ కీలక పాత్ర పోషించింది. చంద్రయాన్-3 విజయంతో పాటు, ఇప్పుడు చంద్రయాన్-2 అందించిన ఈ డేటా ప్రపంచ అంతరిక్ష సమాజానికి అత్యంత విలువైనదిగా మారింది.

## ఎన్టీఆర్‌కు భారతరత్న.మహానాడులో ఏకగ్రీవ తీర్మానం

మొదటిపేజీ తరువాయి - చంద్రబాబు తెలిపారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనేది టీడీపీ సిద్ధాంతమని... ఎన్టీఆర్ ఇచ్చిన ఆ సిద్ధాంతం శాశ్వతంగా కొనసాగుతుందని చెప్పారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకోవడం ఎన్టీఆర్ కు తప్ప చరిత్రలో మరెవరికీ సాధ్యం కాలేదని అన్నారు. సినీ చరిత్రలో ఎన్టీఆర్ కు ప్రత్యామ్నాయం లేదని... ఆయన చేసిన పాత్రలు మళ్లీ చేయాలంటే ఆయనే మళ్లీ పుట్టాలని వ్యాఖ్యానించారు.

# అంతరిక్ష రంగంలో హైదరాబాద్ సత్తా

మొదటిపేజీ తరువాయి - నిర్వహించారు. ఈ విజయం, త్వరలో చేపట్టనున్న 'హోప్' (వర్టికల్ టేకాఫ్ అండ్ వర్టికల్ ల్యాండింగ్) అనే పునర్వినియోగ రాకెట్ ప్రాజెక్టుకు, అలాగే క్రయోజెనిక్ ఇంజిన్ అభివృద్ధికి ఎంతగానో సహాయపడుతుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ పరీక్షల్లో వాడిన ఇంజిన్ సిస్టమ్స్, కంట్రోల్ ఆర్కిటెక్చర్ సహా అన్ని పరికరాలను తమ ఇంజనీరింగ్ బృందమే దేశీయంగా తయారు చేసిందని అబ్యోమ్ వెల్లడించింది.ఈ విజయంపై సంస్థ వ్యవస్థాపకుడు, సీఈవో జైనుల్ అబిదీన్ మాట్లాడుతూ "భారత్‌లో స్వదేశీ పునర్వినియోగ ప్రొపల్షన్ వ్యవస్థల నిర్మాణంలో ఈ పరీక్షలు చాలా కీలకం. అంతరిక్ష ప్రయోగాల ఖర్చును భారీగా తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. తక్కువ ఖర్చుతో కూడిన రీయూజబుల్ స్పేస్‌ఫ్లైట్ కోసం టెక్నాలజీని మరింత ముందుకు తీసుకెళ్తున్నాం" అని వివరించారు.బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్ ఇంక్యుబేటర్ నుంచి అబ్యోమ్ స్టార్టప్ ప్రారంభమైంది. ఈ సంస్థకు ఐఐటీ మద్రాస్, ఐఐటీ బాంబేతో పాటు డీఎస్‌టీ, ఇస్రో, మెయిటీ వంటి ప్రభుత్వ సంస్థల నుంచి కూడా మద్దతు లభిస్తోంది. రాబోయే రోజుల్లో రీయూజబుల్ రాకెట్ ప్రోటోటైప్ ప్రదర్శనలు, క్రయోజెనిక్ ఇంజిన్ల అభివృద్ధిపై దృష్టి సారించనున్నట్లు సంస్థ స్పష్టం చేసింది.

# ఎన్టీఆర్ స్ఫూర్తితోనే అన్న క్యాంటీన్లు

మొదటిపేజీ తరువాయి - దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని, ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా పక్షాన నిలిచిన గొప్ప నేత ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ఆయన ప్రవేశపెట్టిన 'రెండు రూపాయలకే కిలో బియ్యం' పథకం చారిత్రాత్మకమైనదని గుర్తుచేశారు.ఎన్టీఆర్ చూపిన అదే స్ఫూర్తితో ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'అన్న క్యాంటీన్ల'ను నిర్వహిస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. పేదలకు అండగా నిలవాలన్న ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళుతున్నామని తన సందేశంలో స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు.

# ఆధార్ తరహాలో యూనిక్ ఐడెంటిటీ నంబర్

మొదటిపేజీ తరువాయి - రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకే చోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. ఈ విధానం అనుసరించడం వల్ల నిజమైన అర్హులకు పథకాలు మరింత కచ్చితంగా చేరుతాయని, అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు.ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు, ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని రేవంత్ రెడ్డి సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు. ఈ కార్డులో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, బీమా పథకాలు, ప్రభుత్వం తీసుకొస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలని తెలిపారు.ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర



సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఎస్ ఈఈఈపీసీ సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు. లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశించారు. ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ జరగాలని సూచించారు. ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని, వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా సమగ్ర సంక్షేమ కార్డుతో లింక్ చేయాలని చెప్పారు.కేరళం నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లే ఉద్యోగులకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలతో పాటు, పాస్‌పోర్టులు, వీసాల జారీకి సంబంధించిన సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే, అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని తెలిపారు. పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డు ఉండాలని సీఎం స్పష్టం చేశారు.ఈ కార్డులపై మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ కె. రామకృష్ణారావు సీఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టితో పాటు ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఈ విషయంపై ప్రత్యేకంగా చర్చించారు.

# సరికొత్త చరిత్ర..రాయదుర్గంలో ఎకరా రూ.237 కోట్లు!

మొదటిపేజీ తరువాయి - హైదరాబాద్ నగరంలో భూమి మరోసారి రికార్డు ధర పలికింది. టీజీఐఐసీ వేలంలో ఎకరా భూమి రూ.237 కోట్లు పలికి సరికొత్త రికార్డును సృష్టించింది. రాయదుర్గంలోని పాన్ మక్తాలోని సర్వే నెంబర్ 83/1లో 6 ఎకరాల 29 గుంటలకు వేలం వేశారు. ఈ క్రమంలో టీజీఐఐసీ భూముల వేలానికి అనూహ్య స్పందన లభించింది.ఈ వేలంలో భూమిని గౌర వెంచర్స్ దక్కించుకుంది. గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఇదే ప్రాంతంలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికిన విషయం తెలిసిందే. ఆరోజు 7 ఎకరాలకు రూ.1,357.59 కోట్లు వచ్చింది.టీజీఐఐసీ వేలం వేసే భూములు మంచి డిమాండ్ ఉంటోంది. సర్వే నెంబర్ 83/1లోని ప్లాట్ 1ఏ, 1ఎఫ్‌లోని 6.29 ఎకరాలు, ప్లాట్ నెంబర్ పీ4లోని 5.09 ఎకరాలు సహా మొత్తం 11.38 ఎకరాల భూమి వేలానికి నోటిఫికేషన్ వచ్చింది. ఎకరాకు రూ.139 కోట్ల ధరను నిర్ధారించారు. ఈ వేలం ద్వారా రూ.2 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని టీజీఐఐసీ అంచనా వేస్తోంది. ప్లాట్ నెంబర్ పీ4లోని భూములకు జూన్ 1న ఆన్ లైన్ లో వేలం నిర్వహించనున్నారు.



# వెల్దుర్తిలో ఘనంగా బక్రీద్ వేడుకలు

భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

ఈద్గాలో ప్రత్యేక నమాజ్‌లు





**వెల్దుర్తి, మే 28,(సీమకిరణం న్యూస్):** వెల్దుర్తిమండలంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే ఈద్గాహ్‌లు, మసీదులకు చేరుకున్న ముస్లిం భక్తులు ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు నిర్వహించి దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థించారు.పండుగ సందర్భంగా చిన్నారులు, యువకులు, పెద్దలు నూతన వస్త్రధారణలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు. నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నరు.బక్రీద్ వేడుకలు ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ప్రధాన ప్రార్థనా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండాపోలీసులుసమర్థవంతంగా నియంత్రణ చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్నారు.ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం, సేవాభావం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన పోలీసు శాఖ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వెల్దుర్తిలో బక్రీద్ వేడుకలు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగియడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారుద

# హర్యానా నుంచి తమిళనాడుకు పాదయాత్రగా బయల్దేరిన అడ్వకేట్ సునీల్ రాజ్

మద్దతు తెలిపిన యువజన కాంగ్రెస్ నేత శ్రీకర్ గౌడ్






**కర్నూలు ప్రతినిధి/ వెల్దుర్తి /ఆదిలాబాద్, మే 28, (సీమకిరణం న్యూస్):** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ప్రవేశపెట్టిన ప్రజారంజక పథకాలు, విప్ల వాత్మక నిర్ణయాలు దేశ వ్యాప్తంగా అమలు కావాలని కోరుతూ హర్యానాకు చెందిన ప్రముఖ అడ్వకేట్ సునీల్ రాజ్ బామ్నియా చేపట్టిన పాదయాత్ర గురువారం కర్నూలు జిల్లా వెల్దుర్తికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అడ్వకేట్ సునీల్ రాజ్ బామ్నియా మాట్లాడుతూ తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీసుకుంటున్న ప్రజా సంక్షేమ నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. అలాంటి మంచి పథకాలు దేశ వ్యాప్తంగా అమలు కావాలనే ఉద్దేశంతోనే హర్యానా నుంచి తమిళనాడు వరకు సుదీర్ఘ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ యాత్ర ద్వారా దేశంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని తమిళనాడు సీఎం విజయ్ దృష్టికి తీసుకెళ్ల నున్నట్లు తెలిపారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక స్పృహతో ప్రజల సమస్యలపై అవగాహన కల్పించేందుకు సునీల్ రాజ్ చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని అన్నారు. ఇలాంటి ఆలోచనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న ఈ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ పట్ల అంకితభావం చాటిన అమిలినేని కులశేఖర్ నాయుడు

మహానాడు వేదికగా టీడీపీకి రూ.23,116 విరాళం అందజేత





**యాడికి మే 28 (సీమకిరణం న్యూస్ ) :** యాడికి మండల కేంద్రంలోని లక్ష్మీ ప్రియ థియేటర్లో హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయలచెరువుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు అమిలినేని కులశేఖర్ నాయుడు పార్టీ పట్ల తన అంకితభావాన్ని చాటుతూ రూ.23 వేల 116 రూపాయల చెక్కును పార్టీ విరాళంగా అందజేశారు.ఈ చెక్కును మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణకు అందజేస్తూ, ఈ మొత్తాన్ని పార్టీ ఫండ్‌గా రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పంపించాలని కోరారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.మహానాడు కార్యక్రమం సందర్భంగా నాయకులు పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీకి తమ మద్దతు ప్రకటించారు.

# ఏ ఎస్ పేటలో ఘనంగా మహానాడు వేడుకలు

ఘనంగా ఎన్టీఆర్ జయంతి
















**నెల్లూరు, ఆత్మకూరు, ఏ ఎస్ పేట, మే 28(సీమ కిరణం న్యూస్) :** తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆత్మకూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని కామాక్షి కళ్యాణ మండపంలో వర్చువల్ మహానాడు వేడుకలను రెండవ రోజైన గురువారం ఘనంగా నిర్వహించారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు రెండు రోజులపాటు ఏఎస్ పేట లోని కామాక్షి కళ్యాణ మండపంలో వర్చువల్ మహానాడు ను నిర్వహించారు ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా మహానాడు కార్యక్రమాన్ని వీక్షించారు ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కే రవీంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా తొలుత తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఎస్పేటలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం మహానాడు ప్రాంగణం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అలాగే భారీ కేక్ ను కట్ చేసి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు పంచిపెట్టారు ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేత అని కొనియాడారు పేద బడుగు వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు అలాగే ఎన్టీఆర్ ఆశయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తూ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ యువతకు పూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నేత కే రవీంద్రారెడ్డి మండల టిడిపి నాయకులు కె నరసింహారెడ్డి, పులిమి సుధాకర్ రెడ్డి, ఏలూరి మాల్యాద్రి నాయుడు, నంది వివేకానంద రెడ్డి, అల్లంపాటి మాధవరెడ్డి, దేవరాల హజరతయ్యా, పైడి శ్రీనివాసులు, దలువాయి వెంకటేశ్వర్లు, సురేష్ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, తెలుగు యువత మండల అధ్యక్షులు సూరం నవీన్ కుమార్, నరసయ్య, షేక్ రహమత్ నవాజ్, రఫీ, ఖాజా మియా, వెంకట్ రెడ్డి, అల్లంపాటి సుబ్బారెడ్డి, లక్ష్మీనరసయ్య, పద్మయ్య,మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# డోన్‌లో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు








ఎన్టీఆర్ ఆశయాలే తెలుగుదేశం పార్టీకి మార్గదర్శకం :

ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి

**డోన్ టౌన్, మే 28,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని తారక్ రామ్ నగర్‌లో తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.అనంతరం డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. "ఎన్టీఆర్ అమరావాలి", "తెలుగు జాతి గర్వం ఎన్టీఆర్" అంటూ కార్యకర్తలు నినాదాలు చేస్తూ ప్రాంతాన్ని మార్మోగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయాల్లో ప్రజా సంక్షేమానికి, విలువలకు ఎన్టీఆర్ కొత్త దిశను చూపించారని అన్నారు. పేదల సంక్షేమం కోసం ఆయన అమలు చేసిన పథకాలు ఇప్పటికీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు.ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజాసేవే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని, ఎన్టీఆర్ చూపిన మార్గమే పార్టీకి స్ఫూర్తి అని అన్నారు. యువత ఎన్టీఆర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు జాతి గుండెల్లో చెరగని ముద్ర వేసిన యుగపురుషుడు ఎన్టీఆర్





పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మహానాడు..

గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ సమీక్ష

వెల్దుర్తి మండలంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**వెల్దుర్తి,మే 28, (సీమకిరణం న్యూస్ ) :** వెల్దుర్తి మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నటరత్న స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలను వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి, గోవర్ధనగిరి గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహానాడులో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిజిటల్ మహానాడు కార్యక్రమంలో గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు నమోదు చేసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఎన్డీఏ భాగస్వామ్యంతో రాష్ట్రానికి పరిశ్రమలు, ప్రాజెక్టులు, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొస్తున్నామని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం నటరత్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "తెలుగు జాతి గుండెల్లో చెరగని ముద్ర వేసిన యుగపురుషుడు ఎన్టీఆర్. పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానేత. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనది" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, మండలాధ్యక్షుడు బలరాం గౌడ్, సీనియర్ నాయకుడు ఎల్.ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్, సొసైటీ సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, పుల్లగుమ్మి వెంకటేశ్వర రెడ్డి, బజారు, రామకృష్ణాచారి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల చైర్మన్ ఎన్. బాబురావు. రాంబాబు, హరి, గిడ్డయ్య తదితరులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలకు ప్రజల ప్రశంసలు




90 మందికి పరీక్షలు

30 మంది ఉచిత ఆపరేషన్లకు ఎంపిక

**యాడికి మే 28 (సీమకిరణం న్యూస్ ) :** యాడికి మండలంలోని రాయలచెరువు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, బెంగళూరు శంకరా కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరానికి పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ శెట్టి మాట్లాడుతూ, శిబిరానికి మొత్తం 90 మంది హాజరుకాగా, వారిలో 30 మందిని ఉచిత కంటి ఆపరేషన్ల కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన వారిని ఉచితంగా బస్సులో బెంగళూరుకు తీసుకెళ్లి శస్త్రచికిత్సలు నిర్వహించి, అనంతరం తిరిగి వారి గమ్యస్థానాలకు చేర్చనున్నట్లు వివరించారు.బెంగళూరు శంకరా కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది డాక్టర్ రేఖ, నబియా సేవలను లయన్స్ క్లబ్ సభ్యులు అభినందిస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.శిబిరానికి వచ్చిన వారికి లయన్స్ క్లబ్ ట్రెజరర్ అల్లా బకాష్ భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామనాథ్, ట్రెజరర్ అల్లా ప్రకాష్, ఇస్మాయిల్, సూర్యనారాయణ, మాదాల ప్రసాద్, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారం, వెండి కాదు.. ఇప్పుడు దీనిదే హవా.. కాసుల వర్షం కురిపిస్తున్న వైట్ మెటల్..



మీరు ఇంకా బంగారం, వెండి రేట్ల గురించే చర్చిస్తున్నారా..? అయితే మీరు ఒక పెద్ద అప్‌డేట్‌ను మిస్ అవుతున్నట్టే.. ఒకప్పుడు ఇంటి సామాన్లకే పరిమితమైన అల్యూమినియం.. ఇప్పుడు ఇన్వెస్ట్‌మెంట్ మార్కెట్‌ను షేక్ చేస్తోంది. లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్‌లో నాలుగేళ్ల రికార్డులను తిరగరాస్తూ.. కిలో రూ.375 మార్కును తాకిన ఈ లోహం.. ఇన్వెస్టర్లకు బంగారు బాతులా మారింది. అక్షయ తృతీయ అనగానే అందరి దృష్టి బంగారం, వెండి ధరల మీద ఉంటుంది. ఈ ఏడాది బంగారం ధర 10 గ్రాములకు రూ.1.54 లక్షలు దాటితే, వెండి కిలో రూ.2.50 లక్షల మార్కును తాకింది. కానీ సైలెంట్‌గా దూసుకుపోతూ ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపిస్తున్న మరో లోహం ఉంది.. అదే అల్యూమినియం. గత నాలుగేళ్లలో ఎన్నడూ లేనంతగా లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్‌లో దీని ధరలు గరిష్ట స్థాయికి చేరుకోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

### అల్యూమినియం మాస్ దూకుడు: ఎందుకింత డిమాండ్?

భారత మార్కెట్‌లో అల్యూమినియం ధర ప్రస్తుతం కిలోకు రూ.375కు చేరుకుంది. బంగారం లాంటి ఖరీదైన లోహాల కంటే అల్యూమినియంలో వృద్ధి శాతం ఎక్కువగా ఉండటంతో పెట్టుబడిదారులు అటువైపు మొగ్గు చూపుతున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల యారీలో బరువు తగ్గించడం కోసం అల్యూమినియం వాడకం విపరీతంగా పెరిగింది. బ్యాటరీ కేసింగ్స్ నుంచి బాడీ పార్ట్స్ వరకు దీనికే ప్రాధాన్యత ఇస్తున్నారు. సోలార్ ప్యానెల్స్, విండ్ టర్బైన్ల తయారీలో అల్యూమినియం కీలక పాత్ర పోషిస్తోంది. చైనా, భారత్ వంటి దేశాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఈ లోహానికి భారీ గిరాకీ ఏర్పడింది.

### ధరలు పెరగడానికి అసలు చిక్కు ఎక్కడ?

డిమాండ్ ఎంత ఉన్నా, సరఫరా మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కొన్ని యుద్ధాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అల్యూమినియం ఉత్పత్తిని దెబ్బతీశాయి. యుద్ధాల ప్రభావం: ఉక్రెయిన్, మధ్యప్రాచ్య దేశాల్లో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల సప్లై చైన్ అతలాకుతలమైంది. విద్యుత్ ఖర్చులు: అల్యూమినియం తయారీకి భారీగా విద్యుత్తు అవసరం. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో విద్యుత్ ధరలు పెరగడం వల్ల ఉత్పత్తి వ్యయం పెరిగి, అది నేరుగా కస్టమర్ల మీద పడుతోంది. నిల్వలు తగ్గడం: లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్ వేర్‌హౌస్‌లలో నిల్వలు క్రమంగా తగ్గుతుండటం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోంది.

### పెట్టుబడిదారులకు పండగేనా?

నిపుణుల విశ్లేషణ ప్రకారం.. ఈ ఏడాది అల్యూమినియం ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉంది. డిమాండ్ ఎక్కువగా ఉండి, సరఫరా తక్కువగా ఉండటంతో ధర తగ్గే సూచనలు కనిపించడం లేదు. బంగారం, వెండి ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరుకోవడంతో మధ్యతరగతి ఇన్వెస్టర్లు అల్యూమినియం, రాగి వంటి లోహాలపై దృష్టి సారిస్తున్నారు.

## ఎయిర్‌టెల్ కస్టమర్లకు బిగ్ షాక్.. పెరిగిన రీఛార్జ్ ధరలు కొత్త రేట్లు ఇవే..




ఎయిర్‌టెల్ తన యూజర్లకు ఊహించని షాక్ ఇచ్చింది. తన పాపులర్ ప్రీపెయిడ్ ప్లాన్ల ధరలను సవరించడంతో పాటు ఫ్రీ క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలను సైలెంట్‌గా తొలగించింది. రోజురోజుకు పెరుగుతున్న ఈ రీఛార్జ్ ధరలు సామాన్యుడిపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయి? ఎయిర్‌టెల్ కొత్త ధరలు ఎలా ఉన్నాయి అనే విషయాలు తెలుసుకుందాం.. ప్రముఖ టెలికాం దిగ్గజం ఎయిర్‌టెల్ తన ప్రీపెయిడ్ యూజర్లకు గట్టి షాక్ ఇచ్చింది. తన పాపులర్ రీఛార్జ్ ప్లాన్ల ధరలను పెంచడమే కాకుండా అందులో లభించే కొన్ని కీలక ప్రయోజనాలను సైలెంట్‌గా తొలగించింది. దేశంలో మొబైల్ టారిఫ్‌లు తక్కువగా ఉన్నాయని కంపెనీ యాజమాన్యం చెబుతున్నప్పటికీ వరుస పెంపులు సాధారణ వినియోగదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా ఎయిర్‌టెల్ తన అత్యంత ఆదరణ పొందిన రూ. 859 ప్లాన్ ధరను రూ. 899కి సవరించింది. ఇందులో లభించే 84 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 1.5+దీ డేటా, అపరిమిత కాల్స్ వంటి వాటిలో మార్పు లేనప్పటికీ.. ఒక ప్రధాన ప్రయోజనాన్ని కంపెనీ కట్ చేసింది. గతంలో ఈ ప్లాన్‌తో లభించే రివార్డ్స్‌మినీ సబ్‌స్క్రిప్షన్‌ను ఎయిర్‌టెల్ తొలగించింది. దీనివల్ల వినియోగదారులు ప్రతి నెలా పొందే రూ.80 క్యాష్‌బ్యాక్ ప్రయోజనాన్ని కోల్పోనున్నారు.

**రూ. 799 ప్లాన్ రద్దు.. తగ్గిపోయిన ఆప్షన్లు**

బడ్జెట్ ధరలో 1.5డేటాను కోరుకునే వారి కోసం అందుబాటులో ఉన్న రూ. 799 ప్లాన్‌ను ఎయిర్‌టెల్ పూర్తిగా రద్దు చేసింది. ఈ ప్లాన్‌లో 77 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 1.5+దీ డేటా, అన్‌లిమిటెడ్ కాలింగ్ లభించేవి. దీంతో తక్కువ ధరలో ఎక్కువ వ్యాలిడిటీ కోరుకునే వారికి ఆప్షన్స్ తగ్గిపోయాయి. మీకు రోజుకు 2+దీ డేటా, ఓటీటీలు కావాలంటే, ఇప్పుడు రూ.1029 ప్లాన్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. 84 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2 డేటా, అపరిమిత 5+, 3 నెలల జియోహాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్ లభిస్తుంది. అయితే దీని కోసం వినియోగదారులు మునుపటి కంటే ఎక్కువ చెల్లించాల్సి వస్తోంది.

**వరుసగా పెరుగుతున్న ధరలు**


ఎయిర్‌టెల్ గత కొద్ది నెలలుగా తన ప్లాన్లలో అనేక మార్పులు చేస్తూ వస్తోంది.

నవంబర్ 2025: రూ. 189 ఎంట్రీ లెవల్ ప్లాన్ రద్దు. ఇప్పుడు కనీస ప్యాక్ రూ.199 నుండి ప్రారంభం.

అంతర్జాతీయ రోమింగ్: ఈ ఏడాది ప్రారంభంలో రూ.4,000గా ఉన్న ధరను ఏకంగా రూ. 4,999కి పెంచేసింది.

ఎయిర్‌టెల్ చేస్తున్న ఈ మార్పుల వల్ల దీర్ఘకాలిక ప్లాన్ల ధరలు భారీగా పెరిగాయి. కొన్ని చిన్నపాటి అదనపు ప్రయోజనాలను తొలగించడం వల్ల వినియోగదారులపై పరోక్షంగా భారం పడుతోంది. ఎయిర్‌టెల్ లో రీఛార్జ్ చేసే ముందు జియో లేదా విఐ వంటి ఇతర కంపెనీల ప్లాన్లను ఒకసారి సరిచూసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## బిడ్డ అంటే ఎంత ప్రేమనో.. ఏకంగా 3 కిలోల వెండితో వెడ్డింగ్ కార్డు ప్రింట్ చేయించిన తండ్రి..!




మీరు చాలా వెడ్డింగ్ కార్డులను చూసి ఉంటారు. కొన్నిసార్లు ఖరీదైన కాగితం, కొన్నిసార్లు వెల్వెట్ పెట్టెలు, డిజిటల్ కార్డులు కూడా. కానీ రాజస్థాన్ రాజధాని జైపూర్?లో ఒక తండ్రి తన ముద్దుల కుమార్తె వివాహం కోసం ఒక ప్రత్యేకమైన కార్డును సృష్టించాడు. అది రాబోయే తరాలకు ఒక చక్కటి ఉదాహరణగా నిలుస్తుంది. మీరు చాలా వెడ్డింగ్ కార్డులను చూసి ఉంటారు. కొన్నిసార్లు ఖరీదైన కాగితం, కొన్నిసార్లు వెల్వెట్ పెట్టెలు, డిజిటల్ కార్డులు కూడా. కానీ రాజస్థాన్ రాజధాని జైపూర్?లో ఒక తండ్రి తన ముద్దుల కుమార్తె వివాహం కోసం ఒక ప్రత్యేకమైన కార్డును సృష్టించాడు. అది రాబోయే తరాలకు ఒక చక్కటి ఉదాహరణగా నిలుస్తుంది. జైపూర్?కు చెందిన శివ్ జ్యువెలర్ వ్యాపారి కుమార్తె శ్రుతి వివాహానికి దాదాపు రూ. 25 లక్షల విలువైన 3 కిలోల స్వచ్ఛమైన వెండిని ఉపయోగించి అద్భుతమైన 'వివాహ ఆహ్వానం'ను రూపొందించాడు. ఈ కార్డు అత్యంత అద్భుతమైన లక్షణం దాని డిజైన్. 128 వేర్వేరు ముక్కలతో తయారు చేసిన ఈ కార్డులో ఒక్క మేకు, స్క్రూ కూడా ఉపయోగించలేదు. ఇది స్వచ్ఛమైన వెండితో పురాతన చేతిపనుల పరిపూర్ణ సమ్మేళనంతో చెక్కడం జరిగింది. శివ్ జ్యువెలర్ తన కుమార్తె వివాహానికి బంధువులే కాకుండా విశ్వంలోని అన్ని దేవుళ్లు, దేవతలు కూడా సాక్ష్యమివ్వాలని కోరుకున్నాడు. అందువల్ల, ఈ 8 ఇ 6.5-అంగుళాల కార్డులో 65 మంది దేవుళ్లు, దేవతల క్లిష్టమైన చిత్రాలతో చెక్కారు.

**పైభాగంలో:** గణేశుడు కూర్చుని ఉన్నాడు.

**కుడి-ఎడమ:** శివుడు, పార్వతి దేవి, విష్ణువు, లక్ష్మీ దేవి విగ్రహాలు.

**అతి ముఖ్యమైనది:** ఈ కార్డులు శ్రీకృష్ణుని జీవిత సంఘటనలు, విష్ణువు దశావతారాలు, దక్షిణ భారత శైలి తిరుపతి శ్రీవెంకటేశ్వరుడి దర్శనాన్ని వర్ణించారు.

# కేవలం రూ.1000తో మొదలు పెట్టండి.. ఐదేళ్లలో రూ.10 లక్షలు మీ సొంతం!




డబ్బు సంపాదించేందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. సరైన అవగాహన లేక చాలా మంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటారు. అయితే సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునే ఇన్వెస్ట్‌మెంట్ల వైపు వెళితే తక్కువ సమయంలో లక్షలాది రూపాయలను కూడబెట్టుకోవచ్చు. మీరు కేవలం రూ.1000తోనే మొదలు పెట్టి ఐదేళ్లలోనే రూ.10 లక్షలను సొంతం చేసుకోవచ్చు. అదేలాగో చూద్దాం.. ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన, నిలకడైన రాబడిని కోరుకునే పెట్టుబడిదారులకు ఇండియా పోస్ట్ టైమ్ డిపాజిట్ పథకం ఒక అద్భుతమైన ఎంపిక. ఈ పథకం బ్యాంకు ఎఫ్‌డీ లాగా పనిచేస్తుంది. అలాగే ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు, సీనియర్ సిటిజన్లు, అలాగే సురక్షితమైన పెట్టుబడులను కోరుకునే వారిలో ఇది బాగా ప్రాచుర్యం పొందింది.ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన, నిలకడైన రాబడిని కోరుకునే పెట్టుబడిదారులకు ఇండియా పోస్ట్ టైమ్ డిపాజిట్ పథకం ఒక అద్భుతమైన ఎంపిక. ఈ పథకం బ్యాంకు ఎఫ్‌డీ లాగా పనిచేస్తుంది. అలాగే ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు, సీనియర్ సిటిజన్లు, అలాగే సురక్షితమైన పెట్టుబడులను కోరుకునే వారిలో ఇది బాగా ప్రాచుర్యం పొందింది.

**1 / 6**

వడ్డీ రేటు, పెట్టుబడి కాలపరిమితి: ఈ పథకం 1 సంవత్సరం నుండి 5 సంవత్సరాల వరకు పెట్టుబడి కాలపరిమితులను అందిస్తుంది. ప్రస్తుతం ఇది 6.90% నుండి 7.50% వరకు వడ్డీ రేట్లను అందిస్తోంది. వివిధ కాలపరిమితులను బట్టి వడ్డీ రేటు నిర్ణయించబడుతుంది. దీనివల్ల పెట్టుబడిదారులు తమ అవసరాలకు బాగా సరిపోయే కాలపరిమితిని ఎంచుకోవడానికి వీలు కలుగుతుంది. వడ్డీ రేటు, పెట్టుబడి కాలపరిమితి: ఈ పథకం 1 సంవత్సరం నుండి 5 సంవత్సరాల వరకు పెట్టుబడి కాలపరిమితులను అందిస్తుంది. ప్రస్తుతం ఇది 6.90% నుండి 7.50% వరకు వడ్డీ రేట్లను అందిస్తోంది. వివిధ కాలపరిమితులను బట్టి వడ్డీ రేటు నిర్ణయించబడుతుంది. దీనివల్ల పెట్టుబడిదారులు తమ అవసరాలకు బాగా సరిపోయే కాలపరిమితిని ఎంచుకోవడానికి వీలు కలుగుతుంది.

**2 / 6**

7 లక్షల రూపాయలపై మీకు ఎంత రాబడి వస్తుంది?: ఒక పెట్టుబడిదారుడు 7.50% వడ్డీ రేటుతో 5 సంవత్సరాల కాలానికి రూ.700,000 పెట్టుబడి పెడితే వారు సుమారుగా రూ.314,964 వడ్డీని పొందుతారు. అంటే, మొత్తం మెచ్యూరిటీ మొత్తం సుమారుగా రూ.1014,964 అవుతుంది. ఇది ఎలాంటి మార్కెట్ రిస్క్ లేకుండా వచ్చే నికర లాభం. 7 లక్షల రూపాయలపై మీకు ఎంత రాబడి వస్తుంది?: ఒక పెట్టుబడిదారుడు 7.50% వడ్డీ రేటుతో 5 సంవత్సరాల కాలానికి రూ.700,000 పెట్టుబడి పెడితే వారు సుమారుగా రూ.314,964 వడ్డీని పొందుతారు. అంటే, మొత్తం మెచ్యూరిటీ మొత్తం సుమారుగా రూ.1014,964 అవుతుంది. ఇది ఎలాంటి మార్కెట్ రిస్క్ లేకుండా వచ్చే నికర లాభం.

**3 / 6**

హామీ ఇచ్చిన రిటర్న్‌ల లక్షణాలు: ఈ పథకం అతిపెద్ద బలం దాని హామీతో కూడిన రాబడులు. స్టాక్ మార్కెట్ లేదా మ్యూచువల్ ఫండ్లలా కాకుండా, ఇది హెచ్చుతగ్గుల ప్రమాదాన్ని ఎదుర్కోదు. అందువల్ల తమ డబ్బు భద్రతకు ప్రాధాన్యత ఇచ్చేవారికి ఇది ఒక మంచి ఎంపిక. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. ఏ భారత పౌరుడైనా తమ సమీపంలోని పోస్ట్ ఆఫీసులో ఖాతా తెరవవచ్చు.హామీ ఇచ్చిన రిటర్న్‌ల లక్షణాలు: ఈ పథకం అతిపెద్ద బలం దాని హామీతో కూడిన రాబడులు. స్టాక్ మార్కెట్ లేదా మ్యూచువల్ ఫండ్లలా కాకుండా, ఇది హెచ్చుతగ్గుల ప్రమాదాన్ని ఎదుర్కోదు. అందువల్ల తమ డబ్బు భద్రతకు ప్రాధాన్యత ఇచ్చేవారికి ఇది ఒక మంచి ఎంపిక. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. ఏ భారత పౌరుడైనా తమ సమీపంలోని పోస్ట్ ఆఫీసులో ఖాతా తెరవవచ్చు.

**4 / 6**

కనీస పెట్టుబడి: రూ.1,000, ఆ తర్వాత రూ.1,000 గుణిజాలలో పెట్టుబడి పెట్టండి. ఇందులో గరిష్ట పెట్టుబడి పరిమితి అంటూ ఏమిలేదు. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది నామినీలను జోడించే సౌకర్యం ఉంది. మీకు అవసరమైనప్పుడు డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. మీకు అకస్మాత్తుగా డబ్బు అవసరమైతే, ఆరు నెలల తర్వాత మీరు ముందస్తు ఉపసంహరణ సౌకర్యాన్ని పొందవచ్చు. వడ్డీ రేటు కొద్దిగా మారినప్పటికీ ఇది అత్యవసర పరిస్థితుల్లో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

కనీస పెట్టుబడి: రూ.1,000, ఆ తర్వాత రూ.1,000 గుణిజాలలో పెట్టుబడి పెట్టండి. ఇందులో గరిష్ట పెట్టుబడి పరిమితి అంటూ ఏమిలేదు. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది నామినీలను జోడించే సౌకర్యం ఉంది. మీకు అవసరమైనప్పుడు డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. మీకు అకస్మాత్తుగా డబ్బు అవసరమైతే, ఆరు నెలల తర్వాత మీరు ముందస్తు ఉపసంహరణ సౌకర్యాన్ని పొందవచ్చు. వడ్డీ రేటు కొద్దిగా మారినప్పటికీ ఇది అత్యవసర పరిస్థితుల్లో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**5 / 6**

ఇక 5 సంవత్సరాల ఎణ పథకం సెక్షన్ 80జ కింద రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపును అందిస్తుంది. అయితే ఈ పథకంపై సంపాదించిన వడ్డీ పూర్తిగా పన్ను పరిధిలోకి వస్తుంది. నిర్దేశించిన పరిమితిని మించినట్లయితే టీడీఎస్ వర్తిస్తుంది. మీరు సురక్షితమైన, స్థిరమైన, ప్రభుత్వ హామీ ఉన్న పెట్టుబడి కోసం చూస్తున్నట్లయితే పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ స్కీమ్ మీ ఆర్థిక ప్రణాళికలో ఒక బలమైన భాగంగా మారగలదు.

ఇక 5 సంవత్సరాల ఎణ పథకం సెక్షన్ 80జ కింద రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపును అందిస్తుంది. అయితే ఈ పథకంపై సంపాదించిన వడ్డీ పూర్తిగా పన్ను పరిధిలోకి వస్తుంది. నిర్దేశించిన పరిమితిని మించినట్లయితే టీడీఎస్ వర్తిస్తుంది. మీరు సురక్షితమైన, స్థిరమైన, ప్రభుత్వ హామీ ఉన్న పెట్టుబడి కోసం చూస్తున్నట్లయితే పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ స్కీమ్ మీ ఆర్థిక ప్రణాళికలో ఒక బలమైన భాగంగా మారగలదు.

## ఏసీ ఆన్ చేసే ముందు ఈ చిన్న పని చేస్తే.. ఎంత వాడినా కరెంట్ బిల్లు రూ. 500 దాటదు.!



వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు ఏసీ అనేది నేడు విలాసం కాదు, ఒక అవసరంగా మారింది. అయితే, చాలామందికి ఏసీని ఎలా సమర్థవంతంగా వాడాలో తెలియదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఏసీని సరైన పద్ధతిలో వాడితే విద్యుత్ బిల్లును గణనీయంగా తగ్గించుకోవచ్చు. దీని కోసం భారీ మార్పులు అవసరం లేదు, కేవలం కొన్ని చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. చాలామంది గది త్వరగా చల్లబడాలని ఏసీ ఉష్ణోగ్రతను 16 లేదా 18 డిగ్రీల వద్ద ఉంచుతారు. ఇది ఏమాత్రం సరైన పద్ధతి కాదు. ఏసీ ఉష్ణోగ్రతను ఎప్పుడూ 25 నుంచి 26 డిగ్రీల మధ్య ఉంచడం శ్రేయస్కరం. ఇలా చేయడం వల్ల కంప్రెసర్ మీద భారం తగ్గుతుంది, తద్వారా విద్యుత్ వినియోగం తక్కువగా ఉంటుంది. 26 డిగ్రీల వద్ద ఏసీని ఉంచి, ఫ్యాన్‌ను తక్కువ వేగంతో తిప్పడం వల్ల గది అంతటా చల్లదనం సమానంగా వ్యాపిస్తుంది. వేసవి ప్రారంభంలో ఏసీని సర్వీసింగ్ చేయించడం తప్పనిసరి. ఏసీ ఫిల్టర్లలో ధూళి పేరుకుపోతే, గాలి ప్రసరణ సరిగ్గా జరగదు. దీనివల్ల గది చల్లబడటానికి ఏసీ ఎక్కువ సమయం తీసుకుంటుంది. కరెంట్ బిల్లు పెరుగుతుంది. కనీసం నెలకు ఒకసారి ఫిల్టర్లను శుభ్రం చేసుకోవడం వల్ల ఏసీ పనితీరు మెరుగుపడుతుంది. అలాగే, ఇండోర్, అవుట్‌డోర్ యూనిట్ల వద్ద ఎటువంటి అడ్డంకులు లేకుండా చూసుకోవాలి. అతి తక్కువ ఉష్ణోగ్రత వద్ద ఏసీని వాడటం వల్ల చర్మ సమస్యలు, కీళ్ల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. గది ఉష్ణోగ్రతకు, బయటి ఉష్ణోగ్రతకు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నప్పుడు, అకస్మాత్తుగా బయటకు రావడం వల్ల శరీరం ఇబ్బందికి గురవుతుంది. అందుకే 26 డిగ్రీల ఉష్ణోగ్రత అనేది మానవ శరీరానికి అత్యంత అనుకూలమైనది. మరికొన్ని కీలక జాగ్రత్తలు గదిలో గాలి బయటకు వెళ్లకుండా కిటికీలు, తలుపులు సరిగ్గా మూసి ఉంచాలి. పాత కాలపు ఏసీల కంటే ఇన్వర్టర్ ఏసీలను వాడటం వల్ల విద్యుత్ ఆదా అవుతుంది.వోల్టేజ్ హెచ్చుతగ్గులు ఉన్నప్పుడు ఏసీని వాడకపోవడమే మంచిది, దీనివల్ల షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలను నివారించవచ్చు. టైమర్ ఆప్షన్‌ను ఉపయోగించడం ద్వారా అర్ధరాత్రి తర్వాత ఏసీ ఆటోమేటిక్‌గా ఆగిపోయేలా సెట్ చేసుకోవచ్చు.ఈ సూత్రాలను పాటిస్తే, ఈ వేసవిలో చల్లదనంతో పాటు మీ ఆర్థిక భారం కూడా తగ్గుతుంది.

## ITR దాఖలు చేయనున్నారా? అయితే ఈ డాక్యుమెంట్స్ రెడీ చేసుకోండి!




2026-27 అసెస్‌మెంట్ సంవత్సరానికి ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైలింగ్ ప్రారంభమైంది. కొత్త ITR ఫారాలు విడుదలయ్యాయి. చివరి నిమిషం తొందరపాటును నివారించడానికి, పాన్, ఆధార్ లింకింగ్, ఫారం 16, 26ఱూ, AIS, పెట్టుబడి రుజువులు వంటి అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవడం ముఖ్యం. పన్నుల సీజన్ మళ్లీ ప్రారంభమవుతున్న వేళ 2026-27 అసెస్మెంట్ సంవత్సరానికి సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైలింగ్‌కు సిద్ధం కావాల్సిన సమయం వచ్చింది. ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండియా ఇప్పటికే కొత్త ఫారాలను విడుదల చేయడంతో, త్వరలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దాఖలు ప్రక్రియలు ప్రారంభం కానున్నాయి. అయితే చాలా మంది చివరి నిమిషం వరకు వేచి ఉండడం వల్ల తప్పులు జరిగే ప్రమాదం పెరుగుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ముందుగానే పత్రాలను సిద్ధం చేసుకుంటే ఫైలింగ్ ప్రక్రియ సులభంగా పూర్తవుతుంది. ఈ ప్రక్రియలో మొదట అవసరమయ్యేది పాన్ కార్డ్. ఇది ఆధార్‌తో లింక్ అయి ఉందో లేదో ముందుగానే చెక్ చేయాలి. అదేవిధంగా ఇ-వెరిఫికేషన్ కోసం మొబైల్ నంబర్, ఇమెయిల్ వివరాలను పన్ను పోర్టల్‌లో అప్డేట్ చేయడం కీలకం. ఉద్యోగుల కోసం ఫీశీతీఎ 16 అత్యంత ముఖ్యమైన పత్రం. ఇందులో జీతం, ఎణూ, అలవెన్సుల వివరాలు ఉంటాయి. ఏడాది మధ్యలో ఉద్యోగం మారిన వారు అన్ని సంస్థల నుంచి ఫారం-16 సేకరించాలి. అలాగే ఫీశీతీఎ 26ఱూ, యాన్యువల్ ఇన్ఫర్మేషన్ స్టేట్‌మెంట్‌లను డౌన్‌లోడ్ చేసి బ్యాంక్ స్టేట్‌మెంట్‌లతో సరిపోల్చాలి. బ్యాంక్ వడ్డీ, ఇతర ఆదాయాలను మిస్ చేయడం వల్ల తర్వాత నోటీసులు వచ్చే అవకాశం ఉంది. పన్ను ఆదా చేసుకోవాలనుకునే వారికి పెట్టుబడి రుజువులు కీలకం. లైఫ్ ఇన్సూరెన్స్,ూూఫీ, జుూూ, ఆరోగ్య బీమా, పిల్లల ట్యూషన్ ఫీజుల రసీదులు సిద్ధంగా ఉంచాలి. గృహ రుణం ఉన్నవారు బ్యాంక్ నుండి వడ్డీ సర్టిఫికేట్ తీసుకోవాలి. అద్దె ఇంట్లో ఉంటే, రెంట్ అగ్రిమెంట్, రసీదులు అవసరం. అదనంగా ఫ్రీలాన్సింగ్, పెన్షన్, డివిడెండ్లు లేదా ఆస్తి అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయాలను కూడా తప్పకుండా ప్రకటించాలి. షేర్లు, మ్యూచువల్ ఫండ్ల లావాదేవీలకు సంబంధించిన పత్రాలు కూడా అవసరం అవుతాయి. గత ఏడాది కాపీ ఉంటే వివరాలు నమోదు చేయడం సులభమవుతుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com